RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -307 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 21 సెప్టెంబర్ 2025

# హెచ్-1బీ వీసా ఫీజు లక్ష డాలర్లు

## అమెరికా వెళ్లాలనుకునే వారికి షాక్..

హెచ్-1బీ వీసా వార్షిక ఫీజు లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ కీలక ప్రకటన

సంపన్నుల కోసం మిలియన్ డాలర్ల 'గోల్డ్ కార్డ్' వీసా

నిర్ణయంపై ఇంకా స్పందించని అమెజాన్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు




# ఇతర దేశాలపై ఆధారపడొద్దు

హెచ్1బీ వీసా ఫీజు పెంపు... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

పరాధీనతే మన నిజమైన శత్రువు అన్న ప్రధాని మోదీ

ఆత్మనిర్భర్ భారత్‌తోనే ప్రపంచంలో గౌరవం అని స్పష్టం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 20, ఆంధ్ర ప్రగతి** భారతదేశానికి అసలైన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ బలోపేతానికి, ప్రపంచ గౌరవానికి స్వావలంబన ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ, గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో శనివారం జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."ప్రపంచంలో మనకు పెద్ద శత్రువులెవరూ లేరు. ఇతర దేశాలపై ఆధారపడటమే మన ఏకైక నిజమైన శత్రువు. ఈ పరాధీనత అనే శత్రువును మనమందరం కలిసి ఓడించాలి" అని మోదీ పిలుపునిచ్చారు. మిగతాది 2లో...





# రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా..!

## మాచర్లలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు

రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు

చెత్తపన్ను తొలగించమే కాదు..

రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా

**పల్నాడు, సెప్టెంబర్ 20ఆంధ్ర ప్రగతి:**రౌడీయిజం చేసినా.. విధ్వంసం చేసినా.. చూస్తూ ఊరుకోను అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మాచర్లలో అందరూ సంతోషంగా ఉన్నారని, ఇది శాశ్వతం కావాలని అన్నారు. మాచర్లలో చాలా మంది అరాచకాలు చేశారని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాచర్లలో సిఎం మీడియాతో మాట్లాడుతూ..మీ పరిసరాల్లోని చెత్తనే కాదు.. రాజకీయ చెత్తనూ తొలగించాలని, జిఎస్టి తగ్గింపుతో ముందే దసరా, దీపావళి వచ్చాయని తెలియజేశారు. నిత్యావసర ధరలు అందుబాటులోకి వచ్చాయని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చెప్పారు. చెత్త పన్ను తొలగించడంతోపాటు- చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని తెలిపారుమిగతాది 2లో...



# నేను మళ్లీ చెబుతున్నా మన మోదీ బలహీన ప్రధాని

అమెరికా హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం

ప్రధాని మోదీ బలహీన ప్రధాని అంటూ రాహుల్ తీవ్ర విమర్శ

లక్ష డాలర్లకు చేరిన వార్షిక ఫీజుతో భారతీయులపై పెను భారం

మోదీ-ట్రంప్ స్నేహం వట్టిదేనని ఆరోపించిన కాంగ్రెస్ నేతలు




# జిల్లాల్లో కోర్టులకు మౌలిక వసతులు కల్పిస్తాం

సిబ్బంది నియామకాలు చేపడతాం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైకోర్టు సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్‌తో సమావేశం



**హైదరాబాద్ సెప్టెంబర్ 20ఆంధ్ర ప్రగతి** రాష్ట్రంలో ప్రాధాన్యతా క్రమంలో వివిధ జిల్లాల్లో కోర్టులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అన్నారు.మిగతాది 2లో...

# ప్రకృతి పండుగ బతుకమ్మ

పూలను పూజిస్తూ.. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే గొప్ప పండుగ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి

శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సురేఖ, సీతక్క

నేడు వరంగల్‌లో పారంభ వేడుకలు - పాల్గొననున్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క, జూపల్లి

**హైదరాబాద్ సెప్టెంబర్ 20, ఆంధ్ర ప్రగతి** తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఈ మేరకు సీఎంఓ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పూలను పూజిస్తూ ప్రకతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు, ఆడపడుచుల ఔన్నత్యా నికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా జరుపు కోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని తెలిపారు.మిగతాది 2లో...



# వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు

: మంత్రి నారా లోకేశ్




తిరుమల పరకామణిలో వంద కోట్ల రూపాయల దోపిడీ జరిగిందన్న లోకేశ

దొంగతనం వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని ఆరోపణ

మాజీ సీఎం జగన్, భూమనపై లోకేశ్ ఫైర్

దోచిన సొమ్ముతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని ఆరోపణ

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ

బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు

23నజరిగే కార్యక్రమంలో అవార్డు బహుకరణ

అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 20,ఆంధ్ర ప్రగతి:)**:మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ



చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనిడియాడింది. ఈనెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు. సినిమా నరంగంలో దాదాసాహెబ్ అవార్డు అత్యుత్తమైనదిగా గుర్తిస్తారు. మోహన్‌లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటు-డిగా రెండు, స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో మిగతాది 2లో...

# మారిన పనివేళలు..

ఏపీ అసెంబ్లీలో కీలక బిల్లులకు ఆమోదం

ఉద్యోగుల పని గంటలు రోజుకు 10కి పెంపు



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఇతర దేశాలపై ఆధారపడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుందని, 140 కోట్ల మంది ప్రజల భవిష్యత్తును ఇతరుల చేతుల్లో పెట్టలేమని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం తప్పనిసరిగా ఆత్మనిర్భర్‌గా మారాలని ఆయన అభిప్రాయపడ్డారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో నౌకా నిర్మాణాన్ని ప్రోత్సహించకుండా, విదేశీ నౌకలకు అద్దె చెల్లించడానికే వారు ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. దీనివల్ల దేశంలో షిప్పింగ్ రంగం పూర్తిగా కుప్పకూలిందని, 90 శాతం వాణిజ్యం కోసం విదేశీ నౌకలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు.

"ప్రపంచవ్యాప్తంగా సరుకు రవాణా కోసం విదేశీ షిప్పింగ్ సంస్థలకు భారత్ ఏటా దాదాపు రూ. 6 లక్షల కోట్లు చెల్లిస్తోంది. ఈ మొత్తం మన రక్షణ బడ్జెట్‌తో దాదాపు సమానం" అని మోదీ వివరించారు. అమెరికా ఇటీవల హెచ్-1బీ వీసాలపై భారీగా ఫీజులు విధించడం, భారత దిగుమతులపై సుంకాలు కొనసాగించడం వంటి పరిణామాల నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మారిన పనివేళలు..

## ఏపీ అసెంబ్లీలో కీలక బిల్లులకు ఆమోదం

**,సెప్టెంబర్ 20,ఆంధ్ర ప్రగతి**

ఏపీలోని దుకాణాలు, ఫ్యాక్టరీలు, ఇతర వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పనివేళలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. రోజువారీ పని గంటలను పెంచుతూ, మహిళలకు రాత్రి షిఫ్టులకు అనుమతినిస్తూ ప్రవేశపెట్టిన సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ మేరకు 'ఏపీ దుకాణాలు, సంస్థల సవరణ బిల్లు-2025', 'ఫ్యాక్టరీస్ సవరణ బిల్లు-2025'లను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సభలో ప్రవేశపెట్టగా, అవి ఆమోదం పొందాయి. కొత్త నిబంధనల ప్రకారం, దుకాణాలు మరియు ఇతర సంస్థల్లో రోజువారీ పని గంటలను 8 నుంచి 10 గంటలకు పెంచారు. ఫ్యాక్టరీలలో ప్రస్తుతం ఉన్న 9 గంటల పని సమయాన్ని కూడా 10 గంటలకు సవరించారు. అయితే, వారానికి మొత్తం పని గంటల పరిమితిని 48 గంటలుగానే యథాతథంగా కొనసాగించారు. దీంతో పాటు ఉద్యోగుల ఓవర్‌టైమ్ పరిమితిని కూడా గణనీయంగా పెంచారు. గతంలో మూడు నెలలకు 75 గంటలుగా ఉన్న ఓవర్‌టైమ్ పరిమితిని ఇప్పుడు 144 గంటలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

ఈ కొత్త సవరణల్లో భాగంగా మహిళల రాత్రిపూట షిఫ్టులపై ఉన్న ఆంక్షలను ప్రభుత్వం సడలించింది. ఇకపై మహిళలు తమ అంగీకారంతో రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు కూడా విధుల్లో పాల్గొనవచ్చు. అయితే, రాత్రి షిఫ్టులలో పనిచేసే మహిళా ఉద్యోగులకు పూర్తి భద్రతతో పాటు ఇంటి నుంచి కార్యాలయానికి సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత పూర్తిగా యాజమాన్యాలదేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఫ్యాక్టరీలలో పనిచేసే ఉద్యోగులకు ప్రతి ఆరు గంటల పనికి అరగంట విరామం తప్పనిసరిగా ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి వారి మొత్తం పని సమయం రోజుకు 12 గంటలు మించరాదని బిల్లులో పేర్కొన్నారు. 20 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న చిన్న సంస్థలకు కొన్ని నిబంధనల నుంచి మినహాయింపులు కల్పించినప్పటికీ, కీలకమైన భద్రతా నియమాలను మాత్రం తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# నేను మళ్లీ చెబుతున్నా మన మోదీ బలహీన ప్రధాని

**అమెరికా హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం**

**ప్రధాని మోదీ బలహీన ప్రధాని అంటూ రాహుల్ తీవ్ర విమర్శ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 20ఆంధ్ర ప్రగతి**

అమెరికా తీసుకున్న హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం ఇప్పుడు భారత్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ పరిణామంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేను మళ్లీ చెబుతున్నా... భారత్‌కు ఒక బలహీన ప్రధాని ఉన్నారంటూ ఆయన ఘాటుగా విమర్శించారు. శనివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. హెచ్-1బీ వీసా ఫీజును 1,00,000 డాలర్లకు పెంచడం వల్ల అత్యధికంగా నష్టపోయేది భారతీయులేనని పేర్కొంటున్న ఒక వార్తా కథనాన్ని కూడా ఆయన తన పోస్టుకు జత చేశారు. 2017 జులై 5న కూడా తాను ఇదే విధంగా "భారత్‌కు బలహీన ప్రధాని ఉన్నారు" అని చేసిన పాత పోస్టును ఆయన గుర్తుచేశారు. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 71 శాతం హెచ్-1బీ వీసాలు కలిగి ఉన్న భారతీయులపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడనుంది. గతంలో 1,700 నుంచి 4,500 డాలర్ల మధ్య ఉన్న ఈ ఫీజును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వీసా ప్రోగ్రామ్ దుర్వినియోగాన్ని అరికట్టి, దేశీయ అమెరికన్లకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ప్రభుత్వం తన ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వ విధానాలను తప్పుబట్టింది. కాంగ్రెస్ ఎంపీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, "ఒకవైపు ట్రంప్‌తో గొప్ప స్నేహం అంటారు, మరోవైపు భారతీయులపై ఇలాంటి భారం మోపుతున్నారు. ఆయన తనను తాను రాజులా భావిస్తున్నారు" అని విమర్శించారు. మరో కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్‌పుత్ మాట్లాడుతూ, "మోదీకి స్నేహితుడినని చెప్పుకుంటూనే అమెరికా శత్రువులా ప్రవర్తిస్తోంది. చాబహార్ పోర్టుపై ఆంక్షల నుంచి భారత వస్తువులపై 50 శాతం టారిఫ్‌ల వరకు అన్నీ మనకు వ్యతిరేకంగానే ఉన్నాయి" అని ఆరోపించారు. హెచ్-1బీ వీసా అనేది అమెరికా కంపెనీలు టెక్నాలజీ, ఇంజనీరింగ్ వంటి రంగాలలో నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను తాత్కాలికంగా నియమించుకోవడానికి అనుమతించే ఒక వర్క్ పర్మిట్. ఏటా 85,000 వీసాలను జారీ చేస్తుండగా, తాజా నిర్ణయం భారతీయ టెకీలపై, వారిని నియమించుకునే అమెరికన్ టెక్ కంపెనీలపై కూడా తీవ్ర ప్రభావం చూపనుంది.

# ప్రకృతి పండుగ బతుకమ్మ

ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబురాలను ఆట పాటలతో అందరూ వైభవంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనీ, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం ప్రార్థించారు.

తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ చిహ్నమనీ, అస్తిత్వానికి ప్రతిరూపమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సామూహిక జీవనానికి, ఐకమత్యానికి, సంఘటిత శక్తికి ప్రతీక మన బతుకమ్మ పండుగ నిలుస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రకృతిమాత బతుకమ్మ వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ నిలువెత్తు నిదర్శనమని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మలో ఉపయోగించే ప్రతి పువ్వుకీ ఔషధ గుణాలుంటా యనీ, తీరొక్క పూలతో ప్రకృతి మాతకు కృతజ్ఞత చాటే పండగ బతుకమ్మ అని కొనియాడారు. ఆడబిడ్డ ల ఆత్మగౌరవ అడ్డా అయిన ఓరుగల్లు గడ్డమీద బతుకమ్మ సంబురాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయనీ, ఆరంభ వేడుకల్లో తనతో పాటు ఇతర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క పాల్గొం టారని మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. మహిళ లకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసిందని ప్రకటించారు.

## జిల్లాల్లో కోర్టులకు మౌలిక వసతులు కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగాఉందన్నారు. రాష్ట్రం లో న్యాయ వ్యవస్థకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన, న్యాయస్థా నాల్లో సిబ్బంది నియామకం వంటి అంశాలపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ముఖ్యంగా కొత్త జిల్లాల్లో కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతోపాటు అవసరమైన మేరకు సిబ్బంది నియామకాలను చేపట్టాలని జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ సూచించారు. ఈ అంశాలకు సంబంధించి పలు ప్రతిపాదన లను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. వీటిపై సీఎం రేవంత్‌రెడ్డి పై విధంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ శావిలి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె రామకృష్ణారావు, అడ్వకేట్ జనరల్ ఎ సుదర్శన్ రెడ్డితోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హెచ్-1బీ వీసా ఫీజు లక్ష డాలర్లు

## అమెరికా వెళ్లాలనుకునే వారికి షాక్..

## హెచ్-1బీ వీసా వార్షిక ఫీజు లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ కీలక ప్రకటన

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 20,ఆంధ్ర ప్రగతి**

అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే విదేశీ నిపుణులకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులకు జారీ చేసే హెచ్-1బీ వీసా వార్షిక ఫీజును ఏకంగా 100,000 డాలర్లు (సుమారు రూ. 83 లక్షలు)కు పెంచుతూ నిన్న ఒక కీలక ప్రకటనపై సంతకం చేశారు. ఇప్పటివరకు ఈ ఫీజు కేవలం 215 డాలర్లుగా ఉండటం గమనార్హం. దీంతోపాటు, అమెరికా పౌరసత్వం పొందేందుకు మార్గం సుగమం చేసే 'గోల్డ్ కార్డ్' వీసాను కూడా ఆయన ప్రవేశపెట్టారు. దీనికోసం వ్యక్తులు మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది.

కాంగ్రెస్ ఆమోదం లేకుండా తీసుకున్న ఈ నిర్ణయాలు కోర్టులో న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కోవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కొత్త నిబంధనలపై వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ మాట్లాడుతూ "అన్ని పెద్ద కంపెనీలు ఈ నిర్ణయానికి మద్దతుగా ఉన్నాయి. కంపెనీలు ఇకపై అమెరికన్లకు శిక్షణ ఇస్తాయి. ఒకవేళ అత్యంత నైపుణ్యం కలిగిన ఇంజనీర్‌ను తీసుకురావాలనుకుంటే వారు హెచ్-1బీ వీసా కోసం ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించవచ్చు" అని వివరించారు.



ఈ మార్పు వల్ల ఏటా జారీ చేసే 85,000 వీసాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### సంపన్నుల కోసం 'గోల్డ్'.. 'ప్లాటినం' కార్డులు

హెచ్-1బీ ఫీజు పెంపుతో పాటు సంపన్నుల కోసం ట్రంప్ రెండు కొత్త వీసా కేటగిరీలను ప్రకటించారు. 1 మిలియన్ డాలర్ల ఫీజుతో 'గోల్డ్ కార్డ్' వీసాను ప్రవేశపెట్టారు. దీని ద్వారా అమెరికా పౌరసత్వానికి మార్గం సులభతరం అవుతుంది. కంపెనీలు తమ ఉద్యోగుల కోసం స్పాన్సర్ చేయాలంటే 2 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే, 5 మిలియన్ డాలర్ల ఫీజుతో 'ట్రంప్ ప్లాటినం కార్డ్' కూడా అందుబాటులోకి రానుంది. ఈ కార్డు కలిగిన వారు అమెరికాలో 270 రోజుల వరకు ఉన్నప్పటికీ, విదేశీ ఆదాయంపై పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. అయితే ప్లాటినం కార్డుకు కాంగ్రెస్ ఆమోదం తప్పనిసరి అని లుట్నిక్ తెలిపారు.

### నిపుణుల నుంచి తీవ్ర విమర్శలు

ట్రంప్ నిర్ణయాలపై బైడెన్ ప్రభుత్వంలో పనిచేసిన ఇమ్మిగ్రేషన్ అధికారి డౌగ్ రాండ్ తీవ్రంగా స్పందించారు. "ఇది పూర్తిగా చట్టవిరుద్ధమైన, హాస్యాస్పదమైన చర్య. ఇది నిజమైన విధానం కాదు, కేవలం వలస వ్యతిరేకులను సంతృప్తి పరచడానికే" అని ఆయన విమర్శించారు. ఈ నిర్ణయం కోర్టులో నిలబడదని ఆయన జోస్యం చెప్పారు. మరోవైపు, అమెజాన్, యాపిల్, గూగుల్, మెటా వంటి టెక్ దిగ్గజాలు ఈ విషయంపై తక్షణమే స్పందించలేదు. సాధారణంగా హెచ్-1బీ వీసాలను టెక్ కంపెనీలు అధికంగా వినియోగించుకుంటాయి. అమెజాన్, టాటా కన్సల్టెన్సీ, మైక్రోసాఫ్ట్, యాపిల్, గూగుల్ వంటి కంపెనీలు ఈ వీసాలపై వేలాది మంది ఉద్యోగులను నియమించుకుంటున్నాయి. తాజా నిర్ణయం ఈ కంపెనీలపై, ముఖ్యంగా భారతీయ ఐటీ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

# వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు

**: మంత్రి నారా లోకేశ్**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి పరకామణిలో వంద కోట్ల రూపాయలకు పైగా భారీ దొంగతనం జరిగిందని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు చివరకు భక్తులు పవిత్రంగా భావించే శ్రీవారి సొత్తును కూడా వదల్లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. జగన్... దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేశారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్... చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టారు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టీటీడీ చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు గారు... అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ... ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా ఏం జరుగుతుందో తెలిసినప్పటికీ జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడి, గుడిలో హుండీని దోచేసిన పాపాల గత పాలకుడు జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. రేపు నిందితులే వైసీపీ పాపాల చిట్టా విప్పబోతున్నారు" అంటూ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు వీడియోను కూడా పంచుకున్నారు.

# రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా..!

(మొదటి పేజీ తరువాయి)

ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు. ఆరోగ్య బీమాకు సాంకేతిక సాయం చేసేందుకు బిల్ గేట్స్ ముందుకొచ్చారని, 2047 కల్లా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా మాచర్లకు తాగునీటి సమస్య ఉందని అన్నారు. కేంద్రంతో మాట్లాడి చిల్లీ బోర్డు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం బాగా తగ్గాలని అధికారులకు సూచించారు. యూరియా వల్ల వ్యాధులు పెరుగుతాయని.. పంజాబ్ పరిస్థితి చూశామని, మాచర్లకు వందపడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నానని వెల్లడించారు. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఇప్పుడు మాచర్లకు ఎవరైనా స్వేచ్ఛగా




వచ్చే పరిస్థితి కల్పించామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ. వేలు ఇస్తున్నామని అన్నారు. మీ ఇళ్ల వద్దకు వాహనాలు పంపిస్తామని.. పాత వస్తువులు ఇవ్వండని, విశాఖ, గుంటూరులో వేస్ట్ టు- ఎనర్జీ ప్లాంట్లు- ఉన్నాయని అన్నారు. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో ఎ÷-లాంట్లు- నిర్మిస్తామని, సంజీవని ప్రాజెక్టు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా అందరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, పేదవారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వైద్యసేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందజేస్తామని అన్నారు. మాచర్లను మోడల్ మున్సిపాలిటీ-గా మారుస్తామని, పశువులకు హాస్టళ్లు నిర్మిస్తామని.. అన్నింటిని అక్కడికే తరలిస్తామని చెప్పారు. పశువులకు షెడ్లు కట్టిస్తామని.. గడ్డి అక్కడికే పంపిస్తామని, పల్నాడు జిల్లాలో పేదరికం తగ్గేందుకు ప్రత్యేక నిధులు ఇస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో మాచర్లలో ప్రజాస్వామ్యం లేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మాచర్లలో చాలా అరాచకాలు జరిగాయని.. అన్నీ చూశామని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో మాచర్లలో స్వాతంత్య్రం వచ్చిందన్న ఆనందం ప్రజల్లో ఉందని తెలిపారు. గతంలో ఆత్మకూరు రాకుండా తనను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికలకు వస్తే దాడులు చేశారని గుర్తుచేశారు. పల్నాడు వైసీపీ నేతలను ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ చంద్రబాబు హెచ్చరించారు. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలపై వైసీపీ నేతలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదామని పిలుపునిచ్చారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ. 15వేలు ఇస్తున్నామని ప్రకటించారు. కొందరు మాటలు మాత్రమే చెబుతారని.. తాము చేతల్లో చూపిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఆదాయం పెరగాలనేదే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. చెత్త నుంచి పెద్దఎత్తున సంపద సృష్టించే అవకాశం ఉందని.. త్వరలోనే రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేస్తామని వివరించారు. జూన్ 26వ తేదీకి ఏపీ మొత్తం ఎ÷-లాస్టిక్ రహితంగా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన గౌరవాన్ని మరింత పెంచింది. మలయాళం సహా 5 భాషల సినిమాల్లో మోహన్‌లాల్ నటించి మెప్పించారు. భారతీయ సినీ పరిశ్రమకు మోహన్ లాల్ చేసిన సేవలు, ఆయన సినీ ప్రస్థానం ఆదర్శనీయం అని.. నటు-డిగా, దర్శకుడిగా, నిర్మాతగా భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గానూ 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డు ప్రకటించినట్లు- భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. మోహన్ లాల్ ప్రస్తుతం హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'వృషభ'. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. నంద కిషోర్ దర్శకత్వంలో కనెక్ట్ మీడియా, బాలాజీ -టెలిఫిలిమ్స్‌తో కలిసి అభిషేక్ వ్యాస్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీ టీజర్ ఇప్పటికే విడుదలైంది. 'యుద్ధాలు, భావోద్వేగాలు, గర్జన'.. ఈ సినిమా కథ ఇదే. మైథాలజీతో పాటు- యాక్షన్, డ్రామా, సస్పెన్స్ ఇలా అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతోన్న



ఈ చిత్రంలో మోహన్ లాల్ నట విశ్వరూపాన్ని చూస్తారని మేకర్స్ చెప్పారు. తెలుగు, మలయాళం భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమా రిలీజ్ కానుంది. తెలుగులో ఆయన నటించిన జనతా గ్యారేజ్ మంచి పేరు సంపాదించింది. మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. ఆయనతో కలిసి దిగిన ఫొటోను పంచుకుంటూ మోహన్‌లాల్ నట వైవిధ్యాన్ని ప్రధాని ప్రశంసించారు. మలయాళ సినిమాకు దివిటీలా నిలిచారని కొనియాడారు. కేవలం మలయాళమే కాకుండా, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లోనూ అద్భుతమైన పాత్రలు పోషించారని, ఎంతో స్ఫూర్తిని నింపారని అన్నారు. మరో మలయాళ స్టార్ మమ్ముటి కూడా మోహన్‌లాల్‌కు అభినందనలు తెలిపారు. తనకు మోహన్‌లాల్ సోదరుడివంటివారని, ఆయన అద్భుత సినీ ప్రయాణానికి ఈ అవార్డు తగిన గుర్తింపు అని అన్నారు.

# ఉల్లి రైతుల కన్నీళ్లు తుడిచిన సీఎం చంద్రబాబు.

**కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటోంది.-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా సెప్టెంబర్ 20:**
రాష్ట్రంలో ఉల్లి ధరలు పతనంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు సీఎం చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పాడని,ఉల్లి పంట పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ. 50,000 ఆర్థిక సాయం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని,ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వంపై రూ. 100 కోట్లకు పైగా భారం పడినా, రైతుల సంక్షేమం కోసం వెనుకడుగు వేయకూడదని అధికారుల సీఎం స్పష్టం చేశారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.



శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఖరీఫ్ సీజన్లో కర్నూలు జిల్లా లో 45. 278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారని, ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులు లబ్ధిపొందుతారన్నారు.
ఎన్నికల ముందు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయంగా ఇస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతలో రూ.7 వేలు జమ చేయడం జరిగిందని, ఇందుకు రూ.3,700 కోట్లు ప్రభుత్వం రైతులకు ఖర్చు చేసిందన్నారు.మామిడి పంటకు కిలోకు రూ.4 చొప్పున రూ.260 కోట్లు ప్రభుత్వం జమ చేసింది.
పొగాకు రైతుల నుంచి ప్రభుత్వమే 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేసిందని, ఇందుకు రూ.273 కోట్లు ఖర్చు అయిందని,కోకో గింజలకు కిలోకు రూ.50లు చెల్లించిందని, దీనికోసం రూ. 50 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.
కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు బెర్రీ బోరర్ వ్యాప్తిని అరికట్టేందుకు కేజీ కాఫీ కి రూ. 50లు నష్టపరిహారం, ఏడాదికి రూ.5,000 ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలును ప్రారంభించిందని, అంతే కాకుండా హెక్టారుకు రూ.10 వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఈ 15 నెలల్లో రైతులకు 90 శాతం డ్రిప్ అందించే పథకాన్ని పునరుద్ధరించిందని, భూసార పరీక్షలు ప్రారంభమై మ్యాట్రిషన్ను రైతులకు అందిస్తోందన్నారు.దాన్యం కోనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు డబ్బులు జమ చేస్తోందని, గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన రూ.1670 కోట్ల బకాయిలను కూడా సీఎం చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. యంత్ర పరికరాలను సబ్సిడీతో అందిస్తూ రైతులను అభివృద్ధి పథంలో నడిపిస్తుందని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ అందిస్తూ అండగా ప్రభుత్వం నిలబడిందన్నారు.ఉల్లి రైతుల పట్ల జగన్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించారని, జగన్ రెడ్డి వైసీపీ పాలనలో ఉల్లి ధరలు ఒక్కసారిగా కిలోకు రూ.1- 4 వరకూ పడిపోయి రైతులు రోట్టెక్కిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆమె అన్నారు. క్వింటా ఉల్లి ధర రూ.517 కు పడిపోయిందని, రైతులకు కూలీ ఖర్చులకు కూడా గిట్టుబాటు కాని దుస్థితిలోకి జగన్ రెడ్డి ప్రభుత్వం నెట్టేపిందన్నారు.ఎన్నికల సమయంలో రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానంటు బీరాలు పలికి, ఏమి చెయ్యలేక మడం తిప్పాడన్నారు.మహారాష్ట్రలో ఉల్లి వేలం ఆపాలని రైతులు హెచ్చరిస్తే కూడా... జగన్ రెడ్డి కనీస మద్దతు ధర చెప్పకుండా ప్యాలెస్లో విలాపాల్లో మునిగిపోయాడే తప్ప రైతు గోడు పట్టించుకోలేదన్నారు.2018లో ఉల్లి ధరలు పతనం అయినప్పుడు 7,723 మంది రైతుల నుండి 2.77 లక్షల క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి రూ.7 కోట్లు చెల్లించి అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వమేనని, 2018లో 9,740 మంది రైతుల నుండి 3. 48 లక్షల క్వింటాలి కొనుగోలు చేసి రూ.6.45 కోట్లు రైతులకు అందించి ఆదుకుంది చంద్రబాబు ప్రభుత్వమేనని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేశారు. కానీ జగన్ రెడ్డి పాలనలో 2020లో ఉల్లి ధరలు పడిపోయినప్పుడు క్వింటాకు కేవలం రూ.770 మద్దతు ధర ప్రకటించి, ఒక్క రైతు దగ్గర సరైన విధంగా కొనుగోలు చేయకుండా పక్కన పడేశారని, కేవలం 250 మంది రైతుల నుండి రూ.75 లక్షలతో కొంత ఉల్లిని కొనుగోలు చేసి రైతులను పూర్తిగా నిరాశపరిచాడని విమరించారు.2019 నుంచి 2024 మధ్య కాలంలో అనేకసార్లు ఉల్లి ధరలు పతనమయ్యాయని, ముఖ్యంగా 2023 డిసెంబర్ నుంచి 2024 మార్చి మధ్య ఉల్లి ధరలు దాదాపు 40 శాతం వరకు, రైతుల కష్టాలను అర్థం చేసుకోని జగన్ రెడ్డి మాటలకే పరిమితమై నిలువునా రైతును ముంచిందనీ, కూటమి ప్రభుత్వం మాత్రం మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తోందనీ, రైతు శ్రమకు గౌరవం ఇచ్చి, వారికి న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తోందని, పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందనీ, వర్షాభావం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు భరోసా కల్పిస్తోందని, కూటమి ప్రభుత్వానికి రైతుల సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దూసుకుపోతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు.



# కుందునది వద్ద శనివారం జరుగుతున్న జీవాల సంతను ఎత్తివేయాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:**



నంద్యాలలోని పాత రాణి మహారాణి థియేటర్ల దగ్గర కుందూ నది పక్కన శనివారం పూట జరిగే జీవాల సంతను ఎత్తివేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ.. కుందూ నది పక్కన జీవాల సంత శనివారం శనివారం జరుగుతూ ఉంటుంది కుందూ నదిపై దశాబ్దాల కాలం నాడు ఒక పాత వంతెన నిర్మించినారు అది ఇప్పుడు శిథిలావస్థకు చేరింది ఆ వంతెన పై ఎస్ ఆర్ వి సి. నందమూరి నగర్ వైయస్సార్ నగర్ రాయమార్పురం పులిమద్ది మునగాల పోలూరు ఇలా అనేక గ్రామాల నుండి ఆ వంతెన పై రాకపోకలు సాగిస్తూ ఉంటారు. శనివారం వచ్చిందంటే జీవాల సంత వల్ల అక్కడ ట్రాఫిక్ జామ్ అయ్యి వాహనదారులు పాదచారులు గంటలగొద్ది ఆ వందన పై నిలిచిపోవడం జరుగుతుంది. ఆ వంతెన దశాబ్దాల కాలం నాటిది కాబట్టి ఎక్కువ తూకం పడితే ఎక్కడ కూలిపోతుందో అని ట్రాఫిక్ జామ్ అయిన వాహనదారులు అరచేతిలో ప్రాణం పెట్టుకుని వంతెన పై నిలుచోవడం జరుగుతుంది. ఆ వంతెన పై ఉద్యోగానికి పోయేవారు స్కూళ్లకు వెళ్లేవారు కూలి పనులకు పోయేవారు అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారు కొన్ని సందర్భాలలో ట్రాఫిక్ క్లియరెన్స్ అయిన తర్వాత తిరిగి ఇండ్లకు కూడా వెళ్లడం జరుగుతుంది. పక్కన కొత్తగా నిర్మిస్తున్న వంతెన ఏళ్లు గడుస్తున్నా కూడా ప్రజాప్రతినిధులు అధికారులు పూర్తి చేయలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు అక్కడ శనివారం జరిగే జీవాల సంతను ఎత్తివేసి ట్రాఫిక్ లేని దగ్గర దూర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని అన్నారు. కొత్తగా నిర్మిస్తున్న వంతెనను త్వరగా పూర్తి చేయాలని తెలియజేశారు.



## 3వ రోజుకు చేరిన నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె.

### ఓటీపి విధానాన్ని రద్దు చేయాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:**



నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె శనివారం 3వ రోజుకు చేరుకుంది. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్సులు ఫరూక్, రమేష్ లు మాట్లాడుతూ తమ పనులకు స్వస్తి పలికి పెన్ డౌన్ ప్రకటించి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న 2.0 విధానంలోని ఆధార్ ఓటిపి, మొబైల్ ఓటిపి, పిడీఎఫ్ ఫీడింగ్ సమస్యలు, ప్రైవేట్ అటెండెన్స్ వగైరా సమస్యల వల్ల ప్రజల రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండు చేస్తూ నంద్యాల జిల్లాకు చెందిన యావత్తు దస్తావేజు లేఖర్లు సమ్మెను చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు పట్టణ, గ్రామ ప్రజలు సహకరించవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాలిక్, శివరాం, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, భాష, ఆది నారాయణ రెడ్డి, హుసేన్, హబీబ్, నాగలక్ష్మి దేవి, సత్యం, అస్లాం, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలకు బిసి రాజారెడ్డి కి ఆహ్వానం.

**నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో**

**ఈనెల 22 నుంచి శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలు.**

**బిసి రాజారెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించిన ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి , ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె సెప్టెంబర్ 20:**
నంద్యాల జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించే శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలకు బనగానపల్లి పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిలు శనివారం బీసీరాజారెడ్డి ని కలిసి శ్రీదేవి నవర శరన్నవరాత్ర మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలను ఆలయంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలకు తప్పనిసరిగా తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక తదితర సుదూర ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం భాగ్యం లభించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రదీప్ స్వామి, టిడిపి నాయకులు నుసి లక్ష్మి రెడ్డి , బోయ వెంగన్న పాల్గొన్నారు.

# బీజేపీ సేవా పక్షోత్సవాల రక్తదాన శిబిరం లో పాల్గొన్న అభిరుచి మధు.

**ఆళ్లగడ్డ బిజెపి నాయకులు మనుప్రియ రెడ్డి బాలవర్ది రాజు ల ఆధ్వర్యంలో.**


















**ఆంధ్ర ప్రగతి రుద్రవరం సెప్టెంబర్ 20:**
నంద్యాల జిల్లా రుద్రవరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ సేవా పక్షోత్సవాల భాగంగా శనివారం రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అభిరుచి మధు అధ్యక్షతన, ఆర్లగడ్డ బిజెపి నాయకులు, జిల్లా కార్యదర్శి మనుప్రియ రెడ్డి మరియు రుద్రవరం మండల బిజెపి నాయకులు బాలవర్ది రాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.
పలు బిజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా రక్తదానానికి ముందుకు వచ్చి ప్రజల సేవలో భాగస్వామ్యమయ్యారు. నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ, కేంద్రం లో బీజేపీ పార్టీ 25 సంవత్సరాలు ఇలానే కొనసాగితే భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, శుభ్రత చైతన్యం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు వారి అమ్మ పేరుతో చెట్టు నాటాడు స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# భక్తులతో కిక్కిరిసిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం.

**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల సెప్టెంబర్ 20:**
నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారిలో అభయారణ్యంలో వెలిసిన శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయమంతా భక్తులతో కిటకిటలాడింది. ఆలయమంతా గంటలతో ఘన ఘన మోగించారు. ఉదయాన్నే స్వామివారికి పూలాభిషేకం, తీర్థాభిషేకం, కుంకుమార్చన అభిషేకాలు ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ, రంగనాయకులు పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. భక్తుల కోరికలు నెరవేళ్ళతో ప్రతి శనివారం స్వామివారి దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. కోరిన కోరికలు నెరవేర్చి స్వామి సర్వ లక్ష్మీనరసింహస్వామి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చకులు పవన్ కుమార్ శర్మ, రంగనాయకులు శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖండ గ్రాస సూర్యగ్రహణం నాడు పాటించవలసిన నియమాలు భారతదేశంలో ఎక్కడ ఈ గ్రహణం కనిపించదు. ఏ విధమైన నియమాలు పాటించవలసిన అవసరం లేదు. ప్రసార మాధ్యమాల్లో వచ్చినటువంటి వాటిని నమ్మకండి. దేవాలయాలు మూసి వేసే అవసరం లేదు. గర్భవతులు యధావిధిగా ఉండవచ్చు అని తెలిపారు.



# స్వచ్ఛ నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరం కృషి చేద్దాం..



స్వచ్ఛ నంద్యాల లక్ష్యానికి ప్రతి ఒక్కరి కృషి అవసరం.
పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాలి.
జిల్లాలో 529 లొకేషన్లలో మొక్కలు నాటేందుకు శ్రీకారం.
పచ్చదనం%-%పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి.
%-% న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి .ఫరూక్






**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:** నంద్యాల జిల్లాను స్వచ్ఛ నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణం మున్సిపల్ పరిధిలోని భీమవరం రోడ్డు డంప్ యార్డ్ లో నిర్వహించిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ జిల్లాను స్వచ్ఛరహిత నంద్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరం అన్నారు. ప్రజలందరూ స్వచ్ఛ ఆంధ్ర%-%స్వచ్ఛ దివస్ కార్యక్రమాలలో భాగస్వాములై చురుకుగా పాల్గొనాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల సమీపంలోని చెత్తను తొలగించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర%-%స్వచ్ఛ దివస్ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ కలసికట్టుగా కృషి చేస్తే నంద్యాల పరిశుభ్రతలో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.పట్టణంలో పచ్చదనం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకంపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. పట్టణ వాసులు చెత్తను రోడ్లపై పారేస్తున్నారని, ఆ విధానం ఆగేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించే వారిపై మున్సిపల్ అధికారులు అపరాధ రుసుములు విధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి, మురికినీరు రోడ్లపైకి రాకుండా సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నంద్యాల జిల్లా శుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణలో ముందంజలో నిలవాలని, ఈ లక్ష్యం సాధనలో ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ పిలుపునిచ్చారు.నంద్యాల పట్టణంలో 17 ఎకరాల డంపింగ్ యార్డ్ ఉందని, ఇందులో ముందు భాగంలోని ఆరు ఎకరాలలో 500 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19 వేల కుక్కలు, నంద్యాల పట్టణంలో దాదాపు 2000 వీధి కుక్కలు ఉన్నాయని, వీటి వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు సంతానోత్పత్తిని నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా పట్టణ ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకుంటే మాత్రమే స్వచ్ఛ నంద్యాల లక్ష్యాన్ని సాధించవచ్చని కలెక్టర్ పిలుపునిచ్చారు. అంతకుముందు ప్రజలందరిచే స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం మంత్రి ఫరూక్‌తో కలిసి పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు.











## లోతట్టు ప్రాంతాల ప్రజలకు అండగా ఉంటామని భరోసా కల్పించినఎన్ ఎండి.ఫిరోజ్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:** నంద్యాల పట్టణంలోని సాయి బాబా నగర్ – ఫక్కిరు పేట మరియు శ్యామ్ నగర్ నందు ఇటీవల ఎగువన కురిసిన భారీ వర్షాల వల్ల మద్దిలేరు వాగు నందు వరద నీరు భారీగా ప్రవహిస్తుండటంతో వాగుకు అనుకోని ఉన్న లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరుకోవడంతో ఎన్ ఎండి ఫిరోజ్ హుటాహుటిన ఆ ప్రాంతాలన్ని సందర్శించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ అక్కడికక్కడే నంద్యాల ఎమ్ఆర్వో తో మాట్లాడి ప్రస్తుత పరిస్థితి వారికి తెలియజేసి అవసరమైన సహాయక చర్యలు చేపట్టి ప్రజలకు తోడుగా ఉండాలని వారిని కోరారు.అనంతరం ఎన్ ఎండి ఫిరోజ్ స్థానికులతో మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని ఎవరికైనా ఏ సమస్య వచ్చిన అండగా ఉంటామని ఎవరు భయభ్రాంతులకు గురవ్వొద్దని వారికి భరోసాను కల్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాయిరాం రాయల్, మల్లెల భాస్కర్, ఖాజా, బాలకృష్ణ,హారుణ్ బేగ్ మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాల అకాడమి పాఠశాలలో ముందస్తుగా జరిగిన దసరా సంబరాలు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:** నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో 20వ తేది శనివారము ముందస్తుగా దసరా సంబరాలను జరుపుకోవడము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత విచ్చేసి, మాట్లాడుతూ ఈ విజయదశమి మన మందరికి విజయాన్ని, శుభాలను అందించాలని ముందు తరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు దుర్గాదేవి, సరస్వతీదేవి, కాళికాదేవి మొదలైన దేవతల వస్త్రాలంకరణలతో సంప్రదాయకంగా విచ్చేసి, అందరినీ అబ్బురపరించారు.ఈ కార్యక్రమములో పాఠశాల చిన్నారులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర లో ప్రజలందరు భాగస్వాములు కావాలి

- వాతావరణ కాలుష్యాన్ని నివారించాలి -డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.

డోన్ ఆర్డిఓ కే పి. నరసింహులు. - డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్.

డోన్ పురపాలక సంఘ వైస్ చైర్మన్ కోట్రికే హరికృష్ణ, - సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ.

**ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 20: ?** స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా ఈ నెల "ద గ్రీన్ ఏపి" థీం సందర్భంగాప్రజలకు అవగాహణ కల్పించి మున్సిపల్ ఆఫీసు నుండి పాతబస్టాండ్ వరకు ర్యాలి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. పాతబస్టాండ్ లో మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ యొక్క ప్రతిజ్ఞ చేశారు. "గ్రీన్ ఏపి" థీం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన "స్వచ్ఛఆంధ్ర–స్వచ్ఛదివాస్" పై అవగాహణ కల్పించారు. పట్టణంలోని పాతబస్టాండ్ లో డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, డోన్ ఆర్డిఓ కే పి. నరసింహులు, పురపాలక సంఘ వైస్ చైర్మన్ కోట్రికే హరికృష్ణ,సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహణ కల్పిస్తూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు,మన ఇంటి చుట్టూ పరిసరాల పరిశుభ్రత స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొదలుపెట్టాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని




సూచించారు. ప్రజలందరు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహణ కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు.నీటిని వృధా చేయకుండ జలసంక్షోభాన్ని అరికట్టాలని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, డోన్ ఆర్డిఓ కే పి. నరసింహులు, డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ,డోన్ పురపాలక సంఘ వైస్ చైర్మన్ కోట్రికే హరికృష్ణ, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎ ఇ, సచివాలయ సిబ్బంది మరియు స్వయం సహాయక బృందాల మహిళలు తదితరులు పాల్గొన్నారు. అలాగే డోన్ పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ ఆవరణలో చెట్లు నాటి విద్యార్థులకు వాతావరణ కాలుష్యం పై అవగాహణ కల్పించారు.

## పాలేరు వాగును పరిశీలించిన మండలాధికారులు.



**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 20:** మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి పంచాయతీలోని ఎంసీ ఫారం గ్రామ సమీపాన ఉన్న పాలేరు వాగు శనివారం రాత్రి కురిసిన వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును పరిశీలిస్తున్న మండలాధికారులైన ఎమ్మార్వో రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌల, ఈ ఓఆర్ డి నాగేంద్రుడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు, వాహనదారులు జాగ్రత్తగా ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటేందుకు ప్రయత్నించకుండా ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, మహానంది పంచాయతీ సెక్రెటరీ, గోపవరం, మహానంది వీఆర్వో లు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల కన్నీళ్లు తుడిచిన చంద్రన్న.!

## -రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:** కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటోందని . రాష్ట్రంలో ఉల్లి ధరలు పతనంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు శుభవార్త చెప్పిందని. ఉల్లి పంట పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం అందజేయాలని నిర్ణయించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవడంతో ప్రభుత్వంపై రూ.100 కోట్లకు పైగా భారం పడినా, రైతుల సంక్షేమం కోసం వెనుకడుగు వేయకూడదని స్పష్టం చేసిందని, కర్నూలు ఖరీఫ్ సీజన్లో 45,278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారని . ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులు లబ్ధి పొందుతున్నారు అన్నారు . ఎన్నికల ముందు ఏడాదికి రూ.20 పెట్టుబడి సాయంగా ఇస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతలో రూ.7 వేలు జమ చేసిందని ఇందుకు రూ.3,700 కోట్లు ఖర్చు చేసిందన్నారు. మామిడి పంటకు కిలోకు రూ.4 చొప్పున రూ.260 కోట్లు ప్రభుత్వం జమ చేసిందన్నారు. పొగాకు రైతుల నుంచి ప్రభుత్వమే 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేసిందని. ఇందుకు రూ.273 కోట్లు ఖర్చు చేసిందని, కోకో గింజలకు కిలోకు రూ.50 లు చెల్లించిందని, దీనికోసం రూ.50 కోట్లు ఖర్చు చేసిందన్నారు . కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు బెర్రీ బోరర్ వ్యాప్తిని అరికట్టేందుకు కేజీ కాఫీకి రూ. 50లు నష్టపరిహారం, ఎకరానికి రూ.5,000 ఇచ్చేందుకు నిర్ణయించిందని, ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం కొనుగోలును ప్రారంభించిందని, అంతేకాకుండా హెక్టారుకు రూ.50 వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందన్నారు.



అంతేకాకుండా ఈ 15 నెలల్లో రైతులకు 90 శాతం డ్రిప్ అందించే పథకాన్ని పునరుద్ధరించిందని, భూసార పరీక్షలు ప్రారంభమై న్యూట్రిషన్ను రైతులకు అందిస్తోందని, ధాన్యం కూటమి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు డబ్బులు జమ చేస్తోందని, గత ప్రభుత్వం పెట్టిన 1670 కోట్ల బకాయిలను కూడా చెల్లించిందన్నారు. యంత్ర పరికరాలను సబ్సీడీతో అందిస్తూ రైతులను అభివృద్ధి పథంలో నడిపిసస్తుందని , అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందిస్తూ అండగా నిలబడిందన్నారు.

### ఉల్లి రైతుల పట్ల జగన్ రెడ్డి నిర్లక్ష్యం

జగన్ రెడ్డి పాలనలో ఉల్లి ధరలు ఒక్కసారిగా కిలోకు రూ.2- రూ.4 వరకూ పడిపోయి రైతులు రోడ్డెక్కిన సందర్భాలు ఎన్నో వచ్చాయన్నారు. క్వింటా ఉల్లి ధర రూ.517 కు పడిపోయిందని .. రైతులకు కూలీ ఖర్చులకు కూడా గిట్టుబాటు కాని దైన్యస్థితిలోకి జగన్ రెడ్డి ప్రభుత్వం నెట్టేసిందన్నారు. ఎన్నికల సమయంలో రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానంటు బీరాలు పలికాడేగాని వీసమంతా కూడా చేయ్యలేక మడం తిప్పాడని, మహారాష్ట్రలో ఉల్లి వేలం ఆపాల్సిందని రైతులు హెచ్చరిస్తే కూడా.. జగన్ రెడ్డి కనీస మద్దతు ధర చెప్పకుండా ప్యాలెస్లో విలాసాల్లో మునిగిపోయాడే తప్ప రైతు గోడు పట్టించుకోలేదని, 2016లో ఉల్లి ధరలు పతనం అయినప్పుడు 7,723 మంది రైతుల నుండి 2.77 లక్షల క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి రూ.7 కోట్లు చెల్లించి అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వం అన్నారు. 2018లో 9,740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్లు కొనుగోలు చేసి రూ.6.45 కోట్లు రైతులకు అందించి ఆదుకుంది చంద్రబాబు ప్రభుత్వం అన్నారు. కానీ జగన్ రెడ్డి పాలనలో 2020లో ఉల్లి ధరలు పడిపోయినప్పుడు క్వింటాకు కేవలం రూ.770 మద్దతు ధర ప్రకటించి, ఒక్క రైతు దగ్గరా సరైన విధంగా కొనుగోలు చేయకుండా పక్కన పడేశారని, కేవలం 250 మంది రైతుల నుండి రూ.75 లక్షలతో కొంత ఉల్లిని కొనుగోలు చేసి రైతులను పూర్తిగా నిరాశపరిచాడు జగన్ రెడ్డి అన్నాడు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో అనేకసార్లు ఉల్లి ధరలు పతనమయ్యాయని, ముఖ్యంగా 2023 డిసెంబర్ నుంచి 2024 మార్చి మధ్య ఉల్లి ధరలు దాదాపు 40 శాతం వరకు పడిపోయాయని ఉల్లి రైతుకు కన్నీళ్లే మిగిలాయి అని అన్నారు. రైతుల కష్టాలను అర్థం చేసుకోని జగన్ రెడ్డి మాటలకే పరిమితమై నిలువునా రైతును ముంచేసాడు అన్నాడు. కూటమి ప్రభుత్వం మాత్రం మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తోందని, రైతు శ్రమకు గౌరవం ఇచ్చి, వారికి న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తుందన్నారు . పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందని , వర్షాభావం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు భరోసా కల్పిస్తోందని. కూటమి ప్రభుత్వానికి రైతుల సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దూసుకుపోతుందన్నారు.

## ప్రజల సమస్యల కోసం

# ఎల్లప్పుడూ కృషి చేస్తా.!

### టిడిపి మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల సెప్టెంబర్ 20:** బోయలకుంట్ల గ్రామంలోని మైనార్టీ కాలనీ ప్రధాన రహదారులైన రాజ్ కాలువ సర్కిల్ మరియు మసీదు కాంప్లెక్స్ పక్కన ఉన్న డ్రైనేజ్ కాలువ పూర్తిగా పూడిపోయి, వర్షపు నీరు రోడ్లపైకి చేరడంతో స్థానికులు ఇబ్బందులకు లోనయ్యారు. ఈ సమస్యను గౌరవ శి రివెళ్ళ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారికి తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించారు. కాలవలోని పూడికలను, చెత్తను తొలగించి నీరు సాఫీగా ప్రవహించేందుకు చర్యలు తీసుకోవాలని బోయలకుంట్ల గ్రామం ఎంపిటిసి షబ్బీర్ ను జామియా మసీదు ప్రెసిడెంట్ షేక్ ఖాజా మోహిద్దిన్ మరియు ఇతర టిడిపి కార్యకర్తలను ఆదేశించారు. శ్రీకాంత్ రెడ్డి సూచన మేరకు, కార్యకర్తలు జెసిబి యంత్రాల సహాయంతో పూడికను తీసి, నూతన బొంగులను ఏర్పాటు చేసి, నీరు సక్రమంగా ప్రవహించేందుకు చర్యలు చేపట్టారు. ప్రజలకు సమస్యలు ఎప్పుడూ అర్థం చేసుకుని వెంటనే స్పందించే నాయకుడిగా శ్రీకాంత్ రెడ్డి ప్రసిద్ధి చెందారు. ఆయన సూచనల మేరకు తీసుకున్న చర్యల వల్ల బోయలకుంట్ల గ్రామంలోని మైనార్టీ వీధుల్లోని వర్షపు నీరు సమస్య సరిగా పరిష్కరించబడింది. గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## కోకనట్ షెడ్డర్‌ను ప్రారంభించిన మంత్రి, జిల్లా కలెక్టర్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 20:** నంద్యాల పట్టణంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాతో కలిసి కోకనట్ షెడ్డర్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రతను కాపాడేందుకు, పర్యావరణాన్ని రక్షించేందుకు కొత్త పద్ధతులను ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. పట్టణంలో వాడిన కొబ్బరి బోండాలను పారిశుద్ధ్య కార్మికుల ద్వారా సేకరించి కోకనట్ షెడ్డర్ ద్వారా వాటిని చిన్న ముక్కలుగా చేసి ఎరువుగా తయారు చేయడం ప్రారంభించామని, ఈ విధానం ద్వారా చెత్తాచెదారం తగ్గించడమే కాకుండా వ్యవసాయం, ఉద్యానవనాలకు అవసరమైన సేంద్రియ ఎరువును సిద్ధం చేసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. పట్టణంలో ఉత్పత్తి అయ్యే యూజ్డ్ కొబ్బరి బోండాలను ఇంతవరకు చెత్తగా పారేయడం వల్ల డ్రైనేజీలు మూసుకుపోవడం, పరిశుభ్రత సమస్యలు తలెత్తుతున్నాయని, ఇకపై ఈ యంత్రం సహాయంతో వాటిని ఉపయోగకరంగా మలచుకోవచ్చని తెలిపారు.

## ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె సెప్టెంబర్ 20:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు %ఢ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. నేటి సాయంత్రం నుంచి రాత్రి వరకు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.



**ఆంధ్ర ప్రగతి గోస్పాడు/నంద్యాల సెప్టెంబర్ 20:** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు, పచ్చదనం పెంపు, చెత్త నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని జాయింట్ కలెక్టర్ జి విష్ణు చరణ్ పేర్కొన్నారు. శనివారం గోస్పాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన “స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం స్వచ్ఛత పట్ల చైతన్యంతో ముందుకు వస్తే రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడం సాధ్యమన్నారు. శుభ్రత కేవలం ప్రభుత్వ పథకం కాదని, ఇది ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్యమమని స్పష్టం చేశారు. చిన్న చిన్న చర్యలతోనే పెద్ద మార్పు సాధ్యమవుతుందని, పాఠశాలలు, గ్రామీణ వీధులు, ప్రజాస్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛత ప్రమాణం చేశారు అంతకు ముందు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో బ్యాంకు కలెక్టర్ పాల్గొన్నారు.

## వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడిన ఉయ్యాలవాడ ఎస్సై రామిరెడ్డి.

### డయల్ 100 కాల్ సమాచారంతో అప్రమత్తమైన జెసిబి సహాయంతో ప్రయాణికులను రక్షించిన ఎస్సై.







**ఆంధ్ర ప్రగతి సంజామల సెప్టెంబర్ 20:** 20 వ తేదీన శనివారం ఉదయం సుమారు 05:00 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి పులివెందుల కు వెళ్తున్న పి ఆర్ ఎల్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లె సమీపంలో భారీ వర్షాలు కారణంగా చెరువు నిండి రోడ్డు మీద నీటి ప్రవాహం ఎక్కువై వాగు మధ్యలో బస్సు ఆగిపోయింది. బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు మరియు చిన్న పిల్లలు ఉన్నారు. ప్రయాణీకులు వెంటనే డయల్ 100 కు కాల్ చేయగా ఉయ్యాలవాడ %SI% రామిరెడ్డి సమాచారం అందుకున్న వెంటనే తన సిబ్బందితో అక్కడికి వెళ్లి అందరినీ జెసిబి మరియు ట్రాక్టర్ ల సహాయంతో సుమారు రెండు గంటల పాటు శ్రమించి ప్రయాణీకులను సురక్షితంగా బయటకు చేర్చి తరువాత క్రేన్ సహాయంతో బస్సును కూడా రోడ్డు మీదకు చేర్చారు. ప్రయాణీకులు అందరూ పెను ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆలస్యం చేయకుండా ఫోన్ చేసిన వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకొని సహాయక చర్యలు చేపట్టిన ఉయ్యాలవాడ పోలీసు వారికి మరియు చుట్టుపక్కల గ్రామస్తులందరికీ ప్రయాణికులు ధన్యవాదాలు తెలిపినారు.



# గోసంరక్షణతో సకల సంపదలు.

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే. - తొగడ్చేడులో అత్యంత భక్తి శ్రద్ధలతో ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.

**ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 20:** గో సంరక్షణతో సకల సంపదలు సమకూరుతాయని, భారతీయ సంస్కృతిలో గోవుకు అత్యంత ఉన్నతమైన స్థానం కల్పించబడినదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాణ్యం మండలం తొగడ్చేడు గ్రామంలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు ప్రముఖ సంస్కృత పండితులు, వ్యాఖ్యాత, ధర్మ ప్రచారకులు డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. తిరుమల తిరుపతి





దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాణ్యం మండలం, తొగడ్చేడు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా వారు భాగవతంపై ప్రవచించారు. భాగవతంలోని అనేక ఘట్టాలను భక్తులకు కళ్ళకు కట్టినట్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, భజన గురువు వై. పి. బాలనాగిరెడ్డి, యారాశి రవీంద్రారెడ్డి, కాశిరెడ్డి రామాంజనేయ రెడ్డి, అర్చకులు అనంతరామయ్య, బాలసుబ్బారెడ్డి భజన బృందం, సి. తులసమ్మ, సి. విజయమ్మ, మంగలి లక్ష్మీదేవి, కె విజయమ్మ, ఇ. దేవమ్మతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సెంటర్లో పెడుతున్న బార్ ను ఉపసంహరించుకోవాలి.

### -కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:** నంద్యాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు శనివారం నాడు నంద్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి చింతలయ్య మాట్లాడుతూ.. నంద్యాల సలీం నగర్ యందు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సెంటర్లో బార్ అండ్ రెస్టారెంట్ పెట్టాలని చూడడం పెట్టాలని భావించడం అక్కడ ఆ యొక్క బారు రెస్టారెంట్ పెట్టడం వలన అక్కడ ఉన్నటువంటి ప్రజలకు అసౌకర్ ఏర్పడుతుందని చెప్పి తెలియజేయడం జరుగుతుంది కావున బార్ అండ్ రెస్టారెంట్ ని వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీగా డిమాండ్ చేస్తున్నాము అక్కడ మున్సిపల్ ఆఫీసు మరియు హాస్పిటల్స్ కాలేజీలో అన్ని ఉన్నాయి కావున ముఖ్యంగా మన నంద్యాల న్యాయశాఖ మంత్రి ఎన్ ఎండి.ఫారుక్ మరియు ఎక్సైజ్ శాఖ డిపార్ట్మెంట్ వారు కలెక్టర్ ఈ




యొక్క బార్ గురించి పునరాలోచించి అక్కడ బార్ నిర్మాణం జరగకుండా చేయాలని చెప్పి అక్కడున్న మైనార్టీ సోదరులు అక్కడున్న వ్యాపారస్తులు అందరికీ కూడా అసౌకర్యంగా ఉంటుందని చెప్పి ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాము కనుక ఈ యొక్క బార్ ని అక్కడి నుంచి వేరే చోటికి ఎక్కడికైనా మార్చుకోవాల్సిందిగా కోరుచున్నాము అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు రాత్రివేళ ప్రజలు తిరుగుతుంటారని ఈ యొక్క బారు అక్కడ ఉండడం వలన ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు అసౌకర్యాలు జరుగుతాయని చెప్పి ప్రతి ఒక్కరూ అక్కడ ఉన్న వ్యాపారస్తులు గాని ప్రతి ఒక్కరు కూడా వ్యతిరేకిస్తున్నారు. కావున కుదరదు దూరంలో మున్సిపల్ ఆఫీసు అక్కడ ఉండడం వల్ల ప్రతి ఒక్క ఉద్యోగికి అక్కడికి వచ్చు వారికి అసౌకర్యంగా ఉంటుందని ఏర్పడుతుందని చెప్పి ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ వారిని అక్కడ పెట్టకూడదని చెప్పి తెలియజేసుకుంటున్నాము. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనంద్యాల డిసిసి జిల్లా అధ్యక్షులు పబ్బతి అబ్రహం సలాం భాష ఉస్మాన్ భాష శ్రీనివాసులు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు.

## ఒక్కొక్కరికి లక్ష రూపాయల ప్రోత్సాహక చెక్కులు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 20:** ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలో చదివి నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రణయ్ బాబు, నితీష్ నాయక్‌లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో మెడిసిన్ పొందిన విద్యార్థులను అభినందిస్తూ ఒక్కొక్కరికి లక్ష రూపాయల ప్రోత్సాహక చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ చిన్నటేకూరులోని ఏపీఆర్జేసీ స్కూల్‌లో 10వ తరగతి వరకు చదివి, అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఐఐటి మెడికల్ అకాడమీలో ఇంటర్ కోర్సుతో పాటు నీట్ కోచింగ్ ద్వారా మెడికల్ సీట్లు సాధించారన్నారు. ప్రణయ్ బాబుకు తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల, నితీష్ నాయక్‌కు అనంతపూర్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్లు పొందారన్నారు. మెడిసిన్ సీట్లు పొందిన విద్యార్థులు కళాశాలలో తోటి విద్యార్థులు, సీనియర్ విద్యార్థులతో అన్యోన్యతతో మెలిసి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను సూచించారు. ఈనెల 22 నుండి ప్రారంభం కానున్న క్లాసుల కోసం మెడిసిన్ పుస్తకాలు, అవసరమైన మెటీరియల్ కొరకు కలెక్టరేట్ రిజర్వ్ ఫండ్ నుండి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక చెక్కులను కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఐ. శ్రీదేవి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఫిజిక్స్ లెక్చరర్ ఉమామహేశ్వరప్ప విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గెలివి వెంకటేశ్వర విద్యాలయం సిల్వర్ జూబ్లీ లోగోను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 20:** విద్యార్థులకు ప్రస్తుత తరానికి కావలసిన విలువలు, లక్ష్యసాధనకు ముఖ్య సూచనలను పంచి వాటిని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో గెలివి వెంకటేశ్వర విద్యాలయం సిల్వర్ జూబ్లీ లోగోను కలెక్టర్ ఆవిష్కరించారు. లోగో ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రస్తుత తరానికి కావలసిన విలువలు, లక్ష్యసాధనకు ముఖ్య సూచనలను పంచి వాటిని అమలు చేయాలని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్నికల పద్ధతిని విశేషంగా అభినందిస్తూ, సమాజానికి కావలసిన మంచి నాయకులను తీర్చిదిద్దడంలో ఇది గొప్ప అడుగు అని తెలిపారు. కలెక్టర్ లోగో రూపకల్పన వెనుక ఉన్న ఆలోచనను తెలుసుకుని, అందులో ప్రతిబింబించిన భావాన్ని మెచ్చుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది చేసిన కృషిని ప్రశంసించారు. పాఠశాల ఎస్ పి ఎల్, ఏ ఎస్ పి ఎల్ చూపిన ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి నాయకత్వ గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు స్ఫూర్తిదాయక నాయకులుగా మారాలని ప్రోత్సహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల కోసం నిర్వహించిన "రూట్స్ టు వింగ్స్" అనే థీమ్‌తో ప్రత్యేక లోగో డిజైన్ పోటీలో ఉత్తమ లోగోను ఆవిష్కరిస్తూ పోటీలో పాల్గొన్నవారిని అభినందిస్తూ, పాఠశాలకు సిల్వర్ జూబిలీ సంవత్సర శుభారంభం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ విజయవంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా. గెలివి సహదేవుడు, గెలివి రామక్రిష్ణ, గెలివి శరత్, పాఠశాల మేనేజ్‌మెంట్ నుండి గెలివి శ్రీకాంత్, వశిష్ఠ, శుభ శ్రీ, ప్రిన్సిపాల్ నోబుల్ మాథ్యూ, కోఆర్డినేటర్లు అమల, మౌనిక, వసంత్ కుమార్, ఉమైజా అఫియా తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చేయాలి.

## ఆర్ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఆకుమల్ల శ్రీధర్ నాయుడు డిమాండ్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కర్నూలు నగరం ఆర్ఎస్ యు ఆధ్వర్యంలో శనివారం నాడు 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేస్తూ నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రఅధ్యక్షులు శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని ఇప్పటికే విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే కళాశాలలో సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని. అడిగితే ఫీజు కట్టాల్సిందే అని విద్యార్థుల పైన ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని ఆ ఒత్తిడి భరించలేని విద్యార్థులు సర్టిఫికెట్స్ వదిలేసి ఉపాధి పనికి. కూలి పనికి .పోయే పరిస్థితి కళ్లగట్టెట్టు రాష్ట్రంలో జరుగుతా ఉందని దీనిపైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు వెంటనే స్పందించి విద్యా రంగం లో కీలకమైన సమస్య ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే రిలీజ్ చేసే ప్రయత్నం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఫీజు రియంబర్స్మెంట్ పై చర్చించి అధికారికంగా రిలీజ్ చేస్తామని ప్రత్యేక ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ధర్నాలు నిర్వహిస్తామని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ జిల్లా కార్యదర్శి కౌశిక్ అశోక జిల్లా సహాయ కార్యదర్శి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం ద్వారా పర్యావరణం పరిరక్షణ.

## మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టండి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబరు, 20:** స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ద్వారా మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున, ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సెప్టెంబర్ మాసంలో గ్రీన్ ఏపీ థీమ్ లో భాగంగా జిల్లాలో పచ్చదనం వెల్లి విరిసేలా మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక మొక్కను నాటాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. భవిష్యత్ తరాల వారికి శుభ్రమైన వాతావరణం కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు రోజువారీ దినచర్యలో భాగంగా వారి అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్లకు బదులుగా ప్రత్యామ్నాయ జ్యూట్/కాటన్ బ్యాగులు వాడేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

అనంతరం కలెక్టరేట్ లో పచ్చదనం పెంపుదల కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పాల్గొన్న అందరి చేత స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఏఓ సుభాకర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి సీలింగ్ ఫ్యాన్స్ అందజేసిన నంద్యాల ఐఎంఏ.

## మధుమణి చారిటబుల్ సొసైటీ సౌజన్యంతో. 15 వేల రూపాయల విలువ చేసే ఆరు ఫ్యాన్లు.




నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి నంద్యాల ఐఎంఏ తరపున సీలింగ్ ఫ్యాన్లు అందజేస్తున్న డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ రవి కృష్ణ. చిత్రంలో ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ అరుణ జ్యోతి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:** నంద్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎం సి హెచ్ బ్లాక్ లో రోగులు వేచి ఉండే హాల్ లో ఏర్పాటు చేయడానికి నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో మధుమణి నర్సింగ్ హోమ్, మధుమణి చారిటబుల్ సొసైటీ తరపున 15 వేల రూపాయల విలువ చేసి ఆరు సీలింగ్ ఫ్యాన్లు శనివారం అందజేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి కి ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు, మధుమణి చారిటబుల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రభుత్వాసుపత్రి క్యాజువాలిటీ విభాగం దగ్గర అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లీశ్వరి ఐఎంఏ కు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ మధుసూదన రావు,డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ తరపున చేపట్టే అనేక సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఎం సి హెచ్ ( తల్లి పిల్లల ఆసుపత్రి) భవనంలో రోగులు వేచి ఉండే స్థలంలో ఏర్పాటు చేయడానికి సీలింగ్ ఫ్యాన్లు అందజేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజల సౌకర్యార్థం సహకారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ మధుసూదన రావు,డాక్టర్ రవి కృష్ణ లతోపాటు ప్రభుత్వాసుపత్రి చిన్నపిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ అరుణ జ్యోతి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేల కూలిన భారీ వృక్షం, తప్పిన పెను ప్రమాదం.

## ... విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టిన విద్యుత్ శాఖ అధికారులు.



**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 20:** మహానంది పుణ్యక్షేత్రం సమీపంలోని పాత దేవస్థానం కార్యాలయ భవనం ముందు భాగంలో ఉన్న భారీ వృక్షం శుక్రవారం రాత్రి నుండి కురసిన భారీ వర్షమునకు తెల్లవారుజామున నేల కూలింది. తెల్లవారుజామున అటుగా భక్తులు, వాహనాలు తిరగకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ భారీ వృక్షం వలన నాలుగు కరెంటు స్తంభాలు విరిగిపడడం జరిగింది. దీనివలన మహానంది గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరిగింది. ఈ భారీ వృక్షం రోడ్డుపై అడ్డంగా పడడం వలన అటుగా వెళ్లేందుకు వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విద్యుత్ అధికారులు, ఆలయ సిబ్బంది కరెంటు స్థంబాలు మరియు భారీ వృక్షం తొలగించేందుకు చర్యలు చేపట్టారు. విద్యుత్ పునరుద్ధరణకు విద్యుత్ శాఖ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏ ఈ మాట్లాడుతూ విద్యుత్ పునరుద్ధరణ పనులకు కొంత సమయం పడుతుంది మహానంది గ్రామ ప్రజలు సహకరించగలరని కోరడం జరిగింది.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం .

## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ . జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.



**కర్నూలు క్రైమ్ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 20)** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ల ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# పిచ్చోడి చేతిలో రాయిలా.. ట్రంప్ నిర్ణయాలు !

**సెప్టెంబర్ 20ఆంధ్ర ప్రగతి**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో అధికారం..పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని అమెరికన్‌లే ఆందోళన చెందుతున్నారు. ఎందుకు ఓటేశామా..అని అమెరికన్ల తో పాటు ఎన్నారైలు కూడా నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఎందుకటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారో తెలియడం లేదు. ఇలాంటి నిర్ణయాలతో విదేశీయులతో పాటు, అమెరికన్లు కూడా తీవ్ర ప్రభావానికి లోనవుతున్నారు. ప్రధానంగా ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి. ఉపాధి దక్కడం లేదు. విదేశీయులపై ఆంక్షల వల్ల, ట్రంప్ సుంకాల వల్ల అమెరికా ఆర్థిక పరిస్థితి దిగజారిపోతోంది. ఎప్పుడు మాంద్యం ముంచుకొస్తుందో అన్న భయం వెన్నాడుతోంది. తాజాగా హెచ్1 బి వీసాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై టె÷- కంపెనీలు సైతం ఆందోళనచెందుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాలి. ఇది అమలు సాధ్యమా కాదా అన్నది ఓ నాలుగైదు రోజుల్లో తేలనుంది. అయితే ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా అమెరికాలో ఉద్యోగావకాశాలు కూడా సన్నగిల్లుతున్నాయి. అమెరికా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం ... గత నెలలో వ్యవసాయేతర ఉద్యోగ నియామకాలు అంచనాల కంటే తగ్గి 22 వేలకు పరిమితమయ్యాయి. అదే సమయంలో నిరుద్యోగిత రేటు- 4.2 శాతం నుంచి 4.3 శాతానికి పెరిగింది. అంతేకాదు, మే, జూన్ నెలలకు విడుదల చేసిన ఉద్యోగ గణాంక అంచనాలను కూడా భారీగా తగ్గించింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలో ఉందనడానికి ఇది సంకేతమని విశ్లేషకులు అంటున్నారు. ట్రంప్ సుంకాలు అమెరికన్ కార్పొరేట్ కంపెనీల లాభాలపైనా ప్రభావం చూపనున్నాయని, దాంతో కంపెనీలు వ్యయ నియంత్రణపై దృష్టి సారిస్తాయని, పర్యవసానంగా అక్కడి జాబ్ మార్కెట్ మరింత బలహీనపడే అవకాశాలున్నాయని జాండీ వివరించారు. అమెరికాకు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని ప్రముఖ ఆర్థిక రేటింగ్ కంపెనీ మూడీస్ చీఫ్ మార్క్ జాండీ హెచ్చరించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న విధాన నిర్ణయాలే ఇందుకు కారణమని ఆరోపించారు. ఇటీవల ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌లు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. టారిఫ్‌లు ఆయా దేశాలతో పాటు- అమెరికాపైనా ప్రభావం చూపిస్తాయని, దీనికితోడు ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానం ఉద్యోగ నియామకాలను నెమ్మదించేలా చేసిందని చెప్పారు. ఫెడరల్ రిజర్వ్ విషయంలో ట్రంప్ నిర్ణయాల ప్రభావం వ్యాపార రంగంపై భారీగా ఉందని, పెట్టు-బడులు మందగించాయని వివరించారు.




వీటన్నింటి ఫలితంగా అమెరికా ఆర్థికవృద్ధి నెమ్మదించడంతో పాటు- ద్రవ్యోల్బణం పెరుగుతోందని జాడీ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఆర్థిక మందగమనం లక్షణాలు ఇంకా బయటపడనప్పటికీ నిర్మాణ రంగంతోపాటు- ఉత్పాదక రంగంలో సూచనలు కనిపిస్తు న్నాయని అన్నారు. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌ల ప్రభావం అమెరికాలోని వినియోగదారుడిపై ఇంకా పూర్తిస్థాయిలో కనిపించడంలేదని జాడీ తెలిపారు. ఈ సందర్భంగా మదుపరులను జాడీ హెచ్చరిస్తూ ఆర్థిక మాంద్యంలో ఏ స్టాక్ కూడా సురక్షితం కాదని సూచించారు. యూఎస్ జీడీపీలో మూడోవంతు అంటే 33.33 శాతం ఇప్పటికే తిరోగమనంలోకి జారుకుందని జాండీ తెలిపారు. రాష్ట్రాలవారీగా చూస్తే, వ్యోమింగ్, మోంటానా, మిన్నెసోటా, మిస్సిస్సిప్పీ, కాన్సాస్, మసాచుసెట్స్‌కు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలకు భారీగా కోతపెట్టడంతో వాషింగ్టన్ డీసీ కూడా ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోందని అన్నారు.

2008లో అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ముందే అంచనావేసిన ఆర్థికవేత్తల్లో జాండీ ఒకరు. ఆ సంక్షోభం అమెరికాతో పాటు మొత్తం ప్రపంచాన్ని కుదిపేసిన సంగతి విదితమే. అమెరికాలో ధరలు, ముఖ్యంగా నిత్యావసరాల రేట్లు- మళ్లీ పెరుగుతున్నా యని.. త్వరలోనే అందుకోలేని స్థాయికి ధరలు ఎగబాకవచ్చని జాండీ అన్నారు. తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నా యన్నారు. ధరాభారం కారణంగా అమెరికన్ల కొనుగోలు శక్తి కూడా తగ్గిందని, వినియోగదారుల వ్యయ వృద్ధి 2008-09 ఆర్థిక సంక్షోభ కాలం నాటి కనిష్ఠ స్థాయికి జారుకుందన్నారు. ఈ జూలై లో అమెరికాలో వినియోగదారు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం మరో 0.2 శాతం పెరిగి 2.7 శాతానికి చేరుకుంది. వచ్చే ఏడాదికాలంలో సూచీ 4 శాతానికి ఎగబాకవచ్చని జాండీ అంచనా వేశారు. తత్ఫలితంగా అమెరికన్ల కొనుగోలు శక్తి మరింత తగ్గిపోవచ్చని జాండీ వివరించారు. వరుసగా రెండు త్రైమాసికాల పాటు జీడీపీ వృద్ధి రేటు క్షీణిస్తే ఆ దేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకున్నట్లు గా పరిగణిస్తారు. ట్రంప్ సుంకాల యుద్ధం ఫలితంగా ... ఈ ఏడాది తొలి త్రైమాసికం జనవరి-మార్చి లో అమెరికా జీడీపీ 0.50 శాతం క్షీణించగా.. రెండో త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో మాత్రం 3.3 శాతం వృద్ధిని నమోదు చేయగలిగింది. ప్రస్తుతం అమెరికా పరిస్థితి చావుతప్పి కన్ను లొట్టబోయినట్లుగా ఉంది. పెరుగుతున్న ధరలు, సుంకాలతో పెరిగిన వాణిజ్య అనిశ్చితి, తగ్గుతున్న కొనుగోళ్లు మున్ముందు త్రైమాసికాల్లో ఆ దేశ జీడీపీని మాంద్యంలోకి నెట్టవచ్చునని తెలుస్తుంది. తాజా నిర్ణయాలు మరింత సంక్షోభానికి కారణం అవుతాయని అంటున్నారు. విదేశ నిపుణులు ముఖ్యంగా భారతీయులు వెళితే అమెరికాలో పనిచేసే వారు కరువవుతారని ఆందోళన చెందుతున్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలను అక్కడి చట్టాలు అడ్డుకుంటాయా లేదా అన్నదానిపై ఆధారపడి ఉంటుంది.

# నేడు సూర్యగ్రహణం

## భారత్‌లో కనిపించని ప్రభావం

**హైదరాబాద్, సెప్టెంబర్ 20ఆంధ్ర ప్రగతి**
సూర్యగ్రహణాలు ఎల్లప్పుడూ అమావాస్య రోజులలోనే సంభవిస్తాయి, కానీ ఈసారి అది సర్వ పితృ అమావాస్య నాడు సంభవిస్తుంది. జ్యోతిషశాస్త్రం ప్రకారం, సూర్యగ్రహణానికి 12 గంటల ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరం రెండవ మరియు చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం నాడు సంభవిస్తుంది. ఇది పాక్షిక సూర్యగ్రహణం, గ్రహణానికి కొద్దిసేపటి ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. సూతక కాలంలో ఎటువంటి శుభ కార్యాలు చేయకూడదు. సూతక కాలంలో గర్భిణీ స్త్రీలు, పిల్లలు,వృద్ధులు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. సూర్యగ్రహణాలు గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తాయి, ఇది వారి పిల్లలపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. ఆదివారం సర్వ పితృ అమావాస్య రోజున సూర్యగ్రహణం రాత్రి 10:59 గంటలకు ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం శిఖరం ఉదయం 01:11 గంటలకు సంభవిస్తుంది. సెప్టెంబర్ 22న ఉదయం 03:23 గంటలకు గ్రహణం ముగుస్తుంది. ఆ రోజు నుండి శరత్ నవరాత్రి కూడా ప్రారంభ మవుతుంది.



సూర్యగ్రహణం సూతక కాలం అది ప్రారంభమయ్యే 12 గంటల ముందు ప్రారంభమవుతుంది. దీని ఆధారంగా ఈ సూర్యగ్రహణం సూతక కాలం భారత ప్రామాణిక సమయం ప్రకారం సెప్టెంబర్ 21న ఉదయం 10:59 గంటలకు ప్రారంభం కావాలి. సూర్యగ్రహణం పూర్తి కావడంతో సూతక కాలం ముగుస్తుంది. ఈ సంవత్సరంలో ఇదే చివరి సూర్యగ్రహణం. కానీ, ఇది భారతదేశంలో కనిపించదు. ఫలితంగా దీని సూతక సమయం మన దేశంలో చెల్లదు. కాబట్టి, ఈ సూర్యగ్రహణం ప్రభావం ఇక్కడ ఉండదని అంటున్నారు.
అయితే, హిందూ శాస్త్రాల ప్రకారం ఈ గ్రహణాలను అశుభకరంగా భావిస్తారు. ఈ క్రమంలో, ఈ ఏడాదిలో రెండో పాక్షిక సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 రాబోతుంది. కాగా, ఈ గ్రహణం ఎఫెక్ట్ భారత్‌లో ఉండదని సమాచారం. అందువల్ల మన దేశంలో సూతక కాలం వర్తించదు. చంద్రుడు సూర్యుడిని పాక్షికంగా కప్పేయడంతో సూర్యకాంతి కొంతమేర తగ్గుతుంది. 2027 ఆగస్టు 2వ తేదీన సంభవించే సూర్యగ్రహణం ఈ దశాబ్దంలోనే అతి పెద్దది అని చెప్పాలి. ఆ తర్వాత 2114వ ఏడాదిలో ఇలాంటి గ్రహణం సంభవించే
ఛాన్స్ ఉంది. కాగా, రేపు ఏర్పడే ఈ పాక్షిక సూర్యగ్రహణం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అట్లాంటిక్ మహాసముద్రం, అంటార్కిటికా, పసిఫిక్ మహాసముద్రం వంటి ప్రాంతాల్లోనే కనిపిస్తుంది. సూర్యుడి నుంచి వెలువడే యూవీ కిరణాలు కళ్లకు హానికరం.. కాబట్టి ఈ గ్రహణాన్ని నేరుగా చూడొద్దని నిపుణులు సూచిస్తున్నారు. గ్రహణ సమయంలో గర్భిణీ స్త్రీలు ఇంట్లోనే ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. ఈ సమయంలో ఆధ్యాత్మిక చింతన చేయడం మంచిదని జ్యోతిష్య పండితులు తెలియజేస్తున్నారు.

## అమెరికా పోలీస్ కాల్పుల్లో తెలంగాణ వాసి మృతి

కాలిపోర్నియా, **సెప్టెంబర్ 20ఆంధ్ర ప్రగతి**:తెలంగాణకు చెందిన 29 ఏళ్ల మహ్మద్ నిజాముద్దీన్ అనే వ్యక్తి అమెరికాలోని కాలీఫోర్నియాలో జరిగిన పోలీసులు కాల్పుల్లో మృతి చెందాడు. సెప్టెంబర్ 3వ తేదీన తన రూమ్‌మేట్‌తో జరిగిన గొడవ తర్వాత శాంటాక్లారా పోలీసులు అతడిని కాల్చి చంపారు. ఆ కాల్పుల ఘటనకు ముందు నిజాముద్దీన్ సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాను జాతి విద్వేషం, వివక్షకు గురైనట్టు- నిజాముద్దీన్ ఆరోపించాడు.

## ఏపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీ

అమరావతి **సెప్టెంబర్ 20ఆంధ్ర ప్రగతి** రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లను ప్రభుత్వం చేపట్టింది. కృష్ణా జిల్లా జేసీగా మల్లారపు నవీన్, నెల్లూరు జిల్లా జేసీగా మొగిలి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఏపీజెన్‌కో ఎండీగా ఎస్.నాగలక్ష్మి, స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ ఐజీగా అంబేడ్కర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జ్‌శాఖ డైరెక్టర్‌గా చామకూరి శ్రీధర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.
పట్టణాభివృద్ధిశాఖ అదనపు కమిషనర్‌గా అమిలినేని భార్గవ్ తేజ, రాష్ట్ర ఖాదీ బోర్డు సీఈవోగా కట్టా సింహాచలం, రీహాబిలిటేషన్, రీసెటిల్‌మెంట్ డైరెక్టర్‌గా పి.ప్రశాంతి, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శిగా ఎ.మల్లికార్జున నియమితులయ్యారు. ప్రస్తుతం పోస్టింగ్‌లు పొందిన అధికారుల స్థానంలో ఇప్పటికే విధులు నిర్వర్తిస్తున్న వారి నియామకాలకు సంబంధించి విడిగా ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు.

# ఐదేళ్లపాటు శ్రీవారి సొమ్ముదోపిడీ

### వైకాపతో పాటు ఆనాటి అధికారులకు వాటా
### ఆనాటి ఛైర్మన్ భూమనకు అన్నీ తెలుసు
### మళ్లీ విచారణతోనే నిజాలు వెలుగు చూస్తాయి
### మీడియా సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాశ్

తిరుపతి, **సెప్టెంబర్ 20ఆంధ్ర ప్రగతి**



వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భారీగా దోచుకున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. స్వామి వారి హుండీని వైసీపీలోని కీలక నేతలు దోచుకున్నారని విమర్శించారు. గతంలో టీటీడీ నుంచి తాడేపల్లి ప్యాలెస్‌కు కూడా ఇందులో వాటాలు వెళ్లాయని ఆరోపించారు. శనివారం తిరుపతి వేదికగా భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వైసీపీ పాలనలో పవిత్రమైన శ్రీవారి హుండీ నుంచి విదేశీ డాలర్లను దొంగతనం చేసిన కేసును తిరిగి విచారణ చేసేందుకు ఏపీ హై కోర్టు సంచలన ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు భానుప్రకాష్ రెడ్డి.లోక్ అదాలత్‌లో రాజీ అయితే ఏపీ హైకోర్టు ఉత్తర్వులతోనే మళ్లీ విచారణ సాధ్యమని చెప్పుకొచ్చారు. శ్రీవారి పరకామణిలో జరిగిన దొంగతనం కేసును సీబీసీఐడీ విచారణ చేసి అక్టోబర్ 13వ తేదీలోపు సీల్డ్ కవర్‌లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. గత జగన్ ప్రభుత్వంలో టీటీడీలో ఉన్నతాధికారులుగా పని చేసిన వారికి కూడా ఇందులో వాటాలు ఉన్నాయని విమర్శించారు. సీబీసీఐడీ సీల్డ్ కవర్ నివేదిక హై కోర్టుకు అందిన వెంటనే కీలకమైన వ్యక్తులు జైలుకెళ్లడం ఖాయమని హెచ్చరించారు. శ్రీ కృష్ణ దేవరాయుల కాలంలో ఇలా దొంగలిస్తే ఉరిశిక్ష విధించారని గుర్తుచేశారు. గత జగన్ ప్రభుత్వంలో టీటీడీలో రోజుకూ రూ.10 నుంచి రూ.12 లక్షల వరకు కొట్టేసేవారని... అలా ఎన్నో సంవత్సరాలు దోచుకున్నారని ఆరోపించారు. లెక్కలేనన్ని ఆస్తులు కొన్నారని... చెన్నై సమాచార కేంద్రంలో ఆస్తులను రాయించుకున్నారని భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. లోక్ అదాలత్‌ఈ కేసును రాజీ చేయించేశారని చెప్పుకొచ్చారు. పోలీసు శాఖ నుంచి తీవ్రమైన వత్తిడి వల్ల లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుంటున్నట్లు విజిలెన్స్ నివేదికలో పేర్కొందని గుర్తుచేశారు. ఈ సంఘటన జరిగినప్పుడు కరుణాకర్ రెడ్డి చైర్మన్‌గా ఉన్నారని తెలిపారు. గోవిందదాసుగా చెప్పుకున్న కరుణాకర్ రెడ్డి అప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అప్పట్లో ఈ కేసు విచారణ చేసిన వ్యక్తి అప్రూవర్‌గా మారారని తెలిపారు. ఆయన సంచలన నిజాలను వెలుగులోకి తీసుకురాబోతున్నారని చెప్పుకొచ్చారు. గతంలో సీసీ టీవీ ఫుటేజ్ మొత్తాన్ని డిలీట్ చేసేశారని ఆరోపించారు. పరకామణిలోనే కాదని... తులాభారంలో కూడా గత వైసీపీ ప్రభుత్వ పెద్దలు చేతివాటం ప్రదర్శించారని విమర్శించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు పూర్తి అయిపోగానే గత పాలకులకు సహకరించిన వారిని టీటీడీ నుంచి పంపేస్తున్నామని భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉల్లి రైతులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు అన్నివిధాలా కృషి చేస్తున్నారు..

**రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**కర్నూలుఆంధ్ర ప్రగతిసెప్టెంబర్ 20)**
కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల టి.జి భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయంతో ప్రభుత్వంపై వంద కోట్లరూపాయలకు పైగా భారం పడినప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు వెనక్కు తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి టి.జి భరత్



తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనప్పటికీ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు శ్రమకు గౌరవం ఇచ్చి న్యాయమైన ధరలు రావడానికి



కృషి చేస్తోందన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్న విధంగానే మొదటి విడతలో రూ.7వేలు జమచేశామన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరపున కొనుగోళ్లు చేశామన్నారు. ఇప్పుడు హెక్టారుకు రూ.50వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

# గీత... పవన్ కల్యాణ్ 'ఓజీ'లో శ్రియా రెడ్డి పవర్ ఫుల్ లుక్




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా, యువ దర్శకుడు సుజిత్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) సినిమాపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర బృందం ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. తాజాగా ఈ సినిమా నుంచి నటి శ్రియా రెడ్డి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో శ్రియా రెడ్డి 'గీత' అనే కీలక పాత్ర పోషిస్తున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆమె చీరకట్టులో కనిపిస్తూనే, తీవ్రమైన కోపంతో తుపాకి ఎక్కుపెట్టి కనిపించారు. ఈ ఇంటెన్స్ లుక్ సినిమాలోని ఆమె పాత్ర ఎంత శక్తివంతంగా ఉండబోతుందో తెలియజేస్తోంది. అయితే, గీత అంత ఆగ్రహంతో ఎవరిపై గన్ గురిపెట్టిందనే విషయంపై ప్రేక్షకుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సస్పెన్స్‌కు తెరపడాలంటే మరో ఐదు రోజులు ఆగాల్సిందేనని తెలుస్తోంది. ఈ సినిమాతో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్‌కు పరిచయం అవుతుండగా, ప్రియాంకా అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన అర్జున్ దాస్ బాక్సింగ్ పోస్టర్‌కు కూడా అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రకాశ్ రాజ్, శామ్ వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.

డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. 'ఓజీ' సెప్టెంబర్ 25న తెలుగుతో పాటు పలు భారతీయ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



# "వాషి యో వాషి"

## "ఓజీ వార్నింగ్ స్టెప్"

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమా ఓజీ థియేట్రికల్ ట్రైలర్ ఈ ఆదివారం గ్రాండ్‌గా విడుదల కానుంది. సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు ఎమ్రాన్ హాష్మీ శక్తివంతమైన విలన్ పాత్రలో కనిపించనున్నారు. ట్రైలర్‌కు ముందు మేకర్స్ ఫ్యాన్స్‌కు స్పెషల్ ట్రీట్ ఇచ్చారు. "వాషి యో వాషి" పేరుతో జపనీస్ హైకూ (కవిత)ని పవన్ కళ్యాణ్ స్వయంగా పాడి రిలీజ్ చేశారు. ఈ చిన్న కవితలో గద్దను ఎలా నేలకేసి కొట్టాలో వివరించబడింది. పవన్ కళ్యాణ్ శైలి, ఎనర్జీతో రాసిన ఈ రీసిటేషన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల్లో ఉత్సాహం నింపింది. రిలీజ్ చేసిన వీడియోలో పవన్ కళ్యాణ్ %-% ఎమ్రాన్ హాష్మీ మధ్య చోటుచేసుకున్న ఇంటెన్స్ సీన్స్ కూడా చూపించారు. పవన్ కళ్యాణ్ డైలాగ్ డెలివరీ, ఆయన గంభీరా పాత్ర ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్‌మెంట్ క్రియేట్ చేశాయి. యాక్షన్, డ్రామా, హీరోయిజాన్ని మిళితం చేస్తూ సుజీత్ ఫ్యాన్స్‌కి పండగలాంటి సినిమా చూపించబోతున్నట్టు అనిపిస్తోంది. ఇప్పుడు అభిమానుల పెద్ద ప్రశ్న %-% ఓజీ పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న బ్లాక్‌బస్టర్ అవుతుందా? స్టైలిష్ విజువల్స్, పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌లు, థమన్ మ్యూజిక్ కలిసిపోవడంతో సినిమా మీద అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా, ఈ సెప్టెంబర్‌లో బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి సిద్ధమవుతోంది. ఇప్పుడు ఫ్యాన్స్ అంతా ట్రైలర్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు.

# లిప్ లాక్స్ తో కిరణ్ అబ్బవరం ఘాటైన బిల్డప్



టాలెంటెడ్ నటుడు కిరణ్ అబ్బవరం కే ర్యాంప్ సినిమాతో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు రానున్నారు. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీగా ఉంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఆద్యంతం నవ్వులు పూయిస్తుంది. ఇందులో కిరణ్ కుమార్ పాత్రలో పక్కింటి కుర్రాడిలా, కాలేజీ స్టూడెంట్ గా కనిపిస్తున్నారు. ఆకతాయి విషయాల్లో తండ్రికి తగ్గ కొడుకుగా కనిపించనున్నారు. ఆయన తమ ఫ్రెండ్స్ తో చేసే అల్లరి పనులు ఆకట్టుకుంటున్నాయి. హీరోకు తగ్గట్లే హీరోయిన్ క్యారెక్టర్ కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ హీరో హీరోయిన్ల తండ్రుల మధ్య సంభాషణ ఆ విషయాన్ని తెలియజేస్తుంది. టీజర్ మొత్తం కిరణ్ ఫుల్ ఎనర్జిటిగ్ గా కనిపించారు. వెన్నెల కిషోర్, బలగం ఫేమ్ నటుడు మురళీధర్ డైలాగ్స్ ఇంట్రెస్టింగ్ గా ఉన్నాయి. ఇక హెవీ ఎంటర్టైన్మెంట్ లోడింగు అంటూ టీజర్ ఆఖర్లో ఓ డైలాగ్ సినిమా మీద అంచనాలు పెంచుతుంది. 1.43 నిమిషాల టీజర్ చూశాక నిజంగానే ఎంటర్టైన్మెంట్ పక్కా అన్న నమ్మకం కలుగుతుంది. ముఖ్యంగా యూత్ ను ఆకట్టుకునేలా ఉంది ఈ సినిమా స్టోరీ. సినిమాలో హెవీ ఎంటర్టైన్మెంట్ ఉండనందని టీజర్ తో హింట్ ఇచ్చారు. ఇందులో కిరణ్ తండ్రిగా సీనియర్ నటుడు సాయికుమార్ కీలక పాత్ర పోషిస్తుండగా.. హీరోయిన్ ఫాదర్ గా మురళీధర్ కనిపించారు.

# రామ్ చరణ్ కి జోడీగా కృతిసనన్ ?



రామ్ చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న పెద్ది షూటింగ్ ముగింపు దశకు చేరుకుంటోంది. చిత్రీకరణ మొదలైన నాటి నుంచి విరామం లేకుండానే పని చేయడంతో? షూటింగ్ ఎక్కడా డిస్టర్బ్ కాలేదు. ఈ నెలాఖరుకల్లా చిత్రీకరణ ఓ కొలిక్కి వచ్చేస్తుంది. అటుపై పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుకానున్నాయి. ఈ నేపథ్యంలో సుకుమార్ కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటికే ఆర్సీ 17 ప్రకటించడంతో కొన్ని రోజులుగా సుకుమార్ ఆ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారు. తాజాగా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగవంతం చేసారు. పనులు వేగవంతం చేసారు. అయితే సినిమాలో హీరోయిన్ ఎవరు? అన్నది ఇంత వరకూ ఖరారు కాలేదు. టెక్నికల్ టీమ్ వరకూ సుకుమార్ పెద్దగా వర్కౌట్ చేయాల్సిన పనిలేదు. తన పాత టీమ్ ఎప్పుడూ సిద్దంగానే ఉంటుంది. డీవోపీ, సంగీత దర్శకుల విషయంలో ఆయన కొత్తవాళ్లను వెతుక్కోవాల్సిన పనిలేదు. ఆ ఇద్దరు సుకుమార్ కు అన్ని రకాలుగా అండగా నిలబడతారు. అక్కడే సుకుమార్ కి సగం పని పూర్తయిపోతుంది. తాను నమ్మిన అసిసెంట్లు, అసోసియేట్ డైరెక్టర్లు అంతే కమిట్ మెంట్ తో పని చేస్తారు. ఆ రకంగా బ్యాకెండ్ లో సుకుమార్ కి మంచి టెక్నికల్ టీమ్ ఉంది. మరి సినిమాలో హీరోయిన్ సంగతేంటి? అంటే బాలీవుడ్ నటి కృతిసనన్ ని ఎంపిక చేసే ఆలోచన లో ఉన్నట్లు లీకైంది. సుకుమార్ రాసిన హీరోయిన్ పాత్రకు కృతి సనన్ పర్ఫెక్ట్ గా సూటువుతందని..తన మీద మళ్లీ ప్రత్యేకంగా ఫోటో షూట్..ఆడిషన్ లాంటివి చేయకుండానే ఎంపిక చేయొచ్చని భావిస్తున్నారట. గతంలో సుకుమార్ తో పని చేసి అనుభవం కృతి సనన్ కి ఉంది. మహేష్ హీరోగా నటించిన వన్ సినిమాలో ఈ భామనే హీరోయిన్. టాలీవుడ్ లో డెబ్యూ చిత్రమిదే.

# వెజిటేరియన్ గా మారి షాకిచ్చిన స్టార్ హీరోయిన్ రష్మిక

కన్నడ ఇండస్ట్రీలో కెరీర్ ను స్టార్ట్ చేసిన రష్మిక మందన్నా, తర్వాత ఛలో సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తక్కువ టైమ్ లోనే స్టార్ హీరోల సరసన నటిస్తూ నేషనల్ క్రష్ గా పేరు తెచ్చుకున్నారు. పుష్ప ఫ్రాంచైజ్ సినిమాలతో పాటూ యానిమల్, ఛావా సినిమాలు రష్మికకు దేశవ్యాప్తంగా ఫ్యాన్స్, ఫాలోవర్లను పెంచడమే కాకుండా అమ్మడికి ఆ సినిమాలు విపరీతమైన స్టార్‌డమ్ ను తెచ్చిపెట్టాయి. వెజిటేరియన్ గా మారిన రష్మిక తక్కువ టైమ్ లోనే విపరీతమైన స్టార్‌డమ్ ను సంపాదించుకున్న రష్మిక తన లైఫ్ స్టైల్ లో వచ్చిన ఓ పెద్ద మార్పును వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాను మాంసం తీసుకోవడాన్ని పూర్తిగా మానేసి పూర్తి శాకాహారిగా మారానని చెప్పిందీ కన్నడ బ్యూటీ. రష్మిక చెప్పిన ఈ వార్త ప్రేక్షకులతో పాటూ సినీ ఇండస్ట్రీలో కూడా క్యూరియాసిటీని పెంచింది. అవన్నీ మానేశా.. కెరీర్ స్టార్టింగ్ నుంచి రష్మిక ఫిట్‌నెస్ విషయంలో ఎప్పుడూ ఫోకస్డ్ గానే ఉండేవారు. తన డైట్ నుంచి వర్కవుట్స్ వరకు ప్రతీదీ ఫాలో అయ్యే రష్మిక తన డైలీ రొటీన్ ను షేర్ చేసుకున్నారు. డైటీషియన్ చెప్పినట్టు తన ప్రతీ రోజూ ఒక లీటర్ వాటర్ మరియు ఆపిల్ సైడర్ వెనిగర్ తో తన రోజు మొదలవుతుందని చెప్పిన రష్మిక, భారీగా భోజనం చేయడం, అన్నం తినడం, రాత్రిపూట ఎక్కువ తినడం మానేశానని చెప్పారు. వాటితో పాటూ టమోటా, బంగాళదుంప, దోసకాయ లాంటి రెగ్యులర్ కూరగాయాలను అలెర్జీ వల్ల మానేసినట్టు రష్మిక తెలిపారు. కేవలం ఆహారం మాత్రమే కాకుండా యాక్టివ్ గా ఉండటానికి ప్రతీ రోజూ సాయంత్రం వర్కవుట్స్ చేస్తానని చెప్పడంతో రష్మిక తన లైఫ్ స్టైల్ విషయంలో ఎంత ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక రష్మిక కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం ది గర్ల్‌ఫ్రెండ్, థామా, కాక్‌టెయిల్2 సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇవి కాకుండా పలు సినిమాల్లో కూడా రష్మిక నటించనుందని వార్తలు వినిపిస్తున్నాయి.

